
సర్వాపురంలో ఎమ్మెల్యే చల్లాకు మద్దతు తెలుపుతున్న నాయకులు

## 'అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరికలు'

నడికూడ, నవంబర్ 16 : సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు దురిశెట్టి చంద్రమౌళి, నందికొండ గణపతిరెడ్డి అన్నారు. సర్వాపురానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో అన్నబోయిన సుమన్, చంద్రు, మామిడాల నర్సయ్య, అన్నబోయిన రాజయ్య, అన్నబోయిన సాంబయ్య, మోరె రాజేందర్ ఉన్నారు. సర్పంచ్ బోగి శ్రీలతా రవీందర్ పాల్గొన్నారు.

## ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

పరకాలలో శుక్రవారం నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు నడికూడ మండల అధ్యక్ష, కార్యదర్శులు దురిశెట్టి చంద్రమౌళి, నందికొండ గణపతిరెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్న సభకు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఏఎంసీ డైరెక్టర్ పోచంపల్లి రఘుపతి, తిప్పర్తి ప్రశాంత్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు బొల్లారం అనిల్, దోమ పవన్, గుడికందుల శివ, దురిశెట్టి వెంకటేశ్, లాదెళ్ల హరీశ్ పాల్గొన్నారు.

## 'రేవూరి ఓ పొలిటికల్ జోకర్'

గీసుగొండ, నవంబర్ 16 : ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరి, పరకాల టికెట్ కొనుక్కొని వచ్చిన రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఓ పొలిటికల్ జోకర్ అని దళిత బంధు మండల కన్వీనర్ కోటా ప్రమోద్ అన్నారు. గురువారం అయన మాట్లాడుతూ పరకాల నియోజకవర్గాన్ని అభివృద్ధిని చేసిన చల్లా ధర్మారెడ్డిపై రేవూరి చేస్తున్న విమర్శలను చూసి స్థానిక ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. ఓటమి భయంతో రేవూరి పసలేని విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. పరకాలలో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్ కూడా రాదన్నారు. నమ్ముకున్న కార్యకర్తలు, నమ్మి చేరదీసిన పార్టీని మోసం చేసే నైజం రేవూరి ప్రకాశ్‌రెడ్డిది అని అన్నారు. పరకాల అభివృద్ధి అతడికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా చల్లాపై విమర్శలు మానుకోవాలని ఆయన హితవు పలికారు.

## 'అభివృద్ధి చేసిన ధర్మారెడ్డికే మా ఓటు'


ధర్మారెడ్డికే మా ఓటు అంటూ ఇంటి ప్రహరీపై ఏర్పాటు చేసిన బోర్డు

పరకాల, నవంబర్ 16: 'పరకాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌కే మా ఓటు' అంటూ ఇంటి గోడపై బోర్డును ఏర్పాటు చేసి చల్లాకు మద్దతు తెలిపాడు ఓ యువకుడు. మండలంలోని నాగారం గ్రామానికి చెందిన పిడిశెట్టి రాజు ప్రైవేట్ లెక్చరర్‌గా పనిచేస్తున్నాడు. పరకాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అభివృద్ధి ప్రదాతగా నిలిచాడని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమ ఓటు బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డికే వేస్తామంటూ బోర్డుపై రాసి ఇంటి ప్రహరీకి ఏర్పాటు చేశాడు.

## 'గంగదేవిపల్లి అభివృద్ధి భేష్'


ప్రతినిధుల బృందంతో కూసం రాజమౌళి

గీసుగొండ, నవంబర్ 16 : జాతీయ ఆదర్శ గ్రామం గంగదేవిపల్లిని గురువారం బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆఫ్ఘనిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, టర్కి దేశాలకు చెందిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల బృందం సందర్శించింది. ఈ సందర్భంగా ట్రైనింగ్ సెంటర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో గ్రామాభివృద్ధి గురించి శిక్షణ మేనేజర్ కూసం రాజమౌళి వారికి వివరించారు. గ్రామస్తుల భాగస్వామ్యంతో గంగదేవిపల్లి అభివృద్ధి సాధించిందన్నారు. గ్రామాభివృద్ధిలో బాలవికాస సంస్థ భాగస్వామ్యం ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం రూ.పది కోట్లు కేటాయించి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసిందని వివరించారు. కార్యక్రమంలో రీసోర్స్ పర్సన్ సరోజన తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల మద్దతు బీఆర్ఎస్‌కే

- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
- బీఆర్ఎస్‌లోకి భారీగా కొనసాగుతున్న చేరికలు


పరకాల : బీఆర్ఎస్‌లో చేరిన కామారెడ్డిపల్లికి చెందిన చక్రపాణి, స్వర్ణలత తదితరులతో ఎమ్మెల్యే చల్లా


గీసుగొండ : 15వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల, నవంబర్ 16 : సీఎం కేసీఆర్ పాలనలో అన్నివర్గాలకు సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందుతున్నాయని, ప్రజల మద్దతు బీఆర్ఎస్‌కే ఉందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. పరకాలలోని బీఆర్ఎస్ కార్యాలయంలో నియోజకరవ్గంలోని పలు మండలాలకు చెందిన ప్రతిపక్షాల కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి చల్లా గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్, మతం పేరుతో బీజేపీ రాజకీయం చేస్తూ ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నదన్నారు. సంక్షేమ పాలన అందిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వంపై విపక్షాలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని విమర్శించారు. పరకాలలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమైందని, దీంతో విపక్షాల అభ్యర్థులు ముఖం చాటేస్తున్నారన్నారు. కాగా, పార్టీలో చేరిన వారిలో కామారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు చిర్ర చక్రపాణి, స్వర్ణలత 100 మంది ఉన్నారు. అలాగే, తెలంగాణ విద్యార్థి సేన రాష్ట్ర నాయకుడు శ్రీపతి రాజు ఆధ్వర్యంలో 200 మంది యువకులు బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు.

**వంచనగిరిలో..**

గీసుగొండ : మోసకారి కాంగ్రెస్ హామీలను నమ్మొద్దని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. కొండా మురళి సొంత గ్రామం వంచనగిరికి చెందిన 15వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్లగొండ ప్రవీణ్‌తో పాటు 200 మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా చల్లా మాట్లాడుతూ బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి, సంక్షేమం ప్రజల కళ్ల ముందు ఉన్నదన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్‌రెడ్డి వైఖరి నచ్చకే ఆ పార్టీ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ గెలిస్తేనే సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతాయన్నారు. పార్టీలో చేరిన వారిలో దూలం అనిల్‌కుమార్, కొమ్ముల కరుణాకర్, రాజు, అభినాష్, సుభాష్, ఉదయ్‌కిరణ్, శ్రీరామ్, సారంగం, గణేశ్, లక్ష్మి, నారాయణ, సారంగం, రాజు, రాజు, లెనిన్, మనోజ్, వసంత్ ఉన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఆకులపల్లి మనోహర్, నాయకులు కొల్పుల కట్టయ్య, సుంకరి శివకుమార్, మొగిలిచెర్ల సొసైటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు చింతం సదానందం, నాయకులు సతీశ్, దొంగల రమేశ్, నవీన్ పాల్గొన్నారు.


సంగెం : గవిచర్ల గ్రామంలో ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి


సంగెం : మండల కేంద్రంలో బొట్టుపెట్టి ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ కందకట్ల కళావతి


ఖిలావరంగల్ : వసంతపూర్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ గద్దె బాబు

# ఊరూరా జోరుగా బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

- చల్లాను గెలిపించాలి
- ఇంటింటా తిరుగుతున్న నాయకులు, కార్యకర్తలు


దామెర : పులుకుర్తిలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సతీమణి చల్లా జ్యోతి

పరకాల, నవంబర్ 16 : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో చల్లా ధర్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ శ్రేణులు ఊరూరా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇంటింటికీ తిరుగుతూ ఓటు అభ్యర్థిస్తున్నారు. గురువారం పరకాల 13వ వార్డులో కౌన్సిలర్ శనిగరపు రజిని ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. నాయకులు శనిగరపు నవీన్, అనిల్, రాణి, జ్యోతి, సుమన్, భిక్షపతి పాల్గొన్నారు.

**దామెర మండలంలో..**

దామెర : మండలంలోని పులుకుర్తిలో ఎమ్మెల్యే సతీమణి చల్లా జ్యోతి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. అంతకు ముందు ఆలయాల్లో పూజలు చేసి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. సర్పంచ్ గోవిందు అశోక్, ఎంపీటీసీ గోవిందు సంధ్యా అశోక్, విజయభాస్కర్‌రెడ్డి, ముదిగొండ కృష్ణమూర్తి, మెంతుల రాజు, ఎడ్లగోపాల్, కొత్త భాస్కర్ పాల్గొన్నారు. అలాగే, ఊరుగొండ, ల్యాదెళ్ల, కోగిల్వాయి, సీతారాంపురం, ఓగ్లాపురం, దామెర, వెంకటాపురం, సింగరాజుపల్లి, పసరగొండ, దుర్గంపేట, ముస్త్యాలపల్లి, తక్కళ్లపహాడ్‌లో ప్రచారం చేశారు. ఎంపీపీ కాగితాల శంకర్, జడ్పీటీసీ కల్పన, వైస్ ఎంపీపీ జాకీర్‌అలీ, పీఏసీఎస్ చైర్మన్ బొల్లు రాజు పాల్గొన్నారు.

**సంగెం మండలంలో..**

సంగెం : మండలంలోని గవిచర్ల, సంగెం, మొండ్రాయి, పల్లార్‌గూడలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. గవిచర్లలో జడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో, సంగెం మండల కేంద్రంలో ఎంపీపీ కందకట్ల కళావతి ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. సర్పంచ్‌లు దొనికెల రమాశ్రీనివాస్, గుండేటి బాబు, ఎంపీటీసీ మల్లయ్య, మాజీ ఎంపీటీసీలు దొనికెల శ్రీనివాస్, పులి వీరస్వామిగౌడ్ పాల్గొన్నారు.

**15, 16వ డివిజన్లలో..**

గీసుగొండ : గ్రేటర్ 15, 16 డివిజన్లలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతం సదానందం, డివిజన్ నాయకుడు సుంకరి శివకుమార్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ దొంగల రమేశ్, కార్పొరేటర్ ఆకులపల్లి మనోహర్, మార్కెట్ డైరెక్టర్ గోలిరాజయ్య, నాయకులు గజ్జిరాజు, కొమ్ముల కిశోర్‌కుమార్, శ్రవణ్‌కుమార్, ఉజ్వల్, రమేశ్, రాజు, లవ్‌రాజు, వెంకటేశ్వర్లు, రఘు పాల్గొన్నారు.

**వసంతపూర్‌లో..**


ఖిలావరంగల్ : గ్రేటర్ 17వ డివిజన్ వసంతపూర్‌లో కార్పొరేటర్ గద్దె బాబు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. గ్రామ అధ్యక్షుడు బొజ్జ యాదగిరి, కార్యదర్శి మాటేటి సురేశ్, గద్దె కొమురమ్మ, సాంబయ్య, కుమార్ పాల్గొన్నారు.

**ఆత్మకూరు మండలంలో..**

ఆత్మకూరు : మండలంలోని గ్రామాల్లో సర్పంచ్‌లు ప్రచారం చేపట్టారు. జిల్లా సీనియర్ నాయకుడు జిన్నా రామకృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ వీర్ల వెంకటరమణ, పాపని రవీందర్, సర్పంచ్‌లు రబీయాబీ హుస్సేన్, బీరం శ్రీలత, మచ్చిక యాదగిరి పాల్గొన్నారు.


ఆత్మకూరు : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు


పరకాల : పట్టణంలోని 13వ వార్డులో..


గీసుగొండ : 16వ డివిజన్ ధర్మారంలో..